ప్రజారంజక పాలన జగన్‌కే సాధ్యం

- చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా
- జంగారెడ్డిగూడెం 5వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

జంగారెడ్డిగూడెం : రాష్ట్రంలో ప్రజారంజక పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం 5వ వార్డులో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ మూడున్నరేళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనతో ప్రతి పేదవాడు చాలా సంతోషంగా ఉన్నాడని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన జరుగుతుండడంతో సీఎం వైఎస్ జగన్‌ను ప్రజలంతా ఎంతో మెచ్చుకుంటున్నారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తాము పర్యటిస్తున్న సమయంలో ప్రజలు ప్రస్తుత ప్రభుత్వంలో పొందుతున్న ఆనందాన్ని తమ వద్ద వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే ఎలీజా చెప్పారు. ఎన్నో ఏళ్లుగా ఇళ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొన్న నిరుపేదలు జగనన్న ప్రభుత్వంలో సొంతింటి కల నెరవేరడంతో ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని చెప్పారు. నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటా లబ్ధి చేకూరిందని, గత ప్రభుత్వంలో పథకాలు పొందాలంటే కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరగాల్సి వచ్చేదని, కానీ నేడు ప్రజల వద్దకే సంక్షేమ పాలనను తీసుకువచ్చిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనను ప్రతిపక్షాలు ఓర్వలేక లేని పోని విమర్శలకు పాల్పడుతున్నాయని, వీటిని ప్రజలు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఐసీడీఎస్ రీజనల్ చైర్మన్ వందనపు సాయిబాల పద్మ, వైస్ చైర్మన్లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు పీపీఎన్ చంద్రరావు, మండలాధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, కమిషనర్ పి.భవానీ ప్రసాద్, నాయకులు బత్తిన చిన్న, చిప్పాడ వెంకన్న, గూడపాటి రాధాకృష్ణ, కేమిశెట్టి మల్లిబాబు, పాములపర్తి శ్రీనివాస్, చనమాల శ్రీనివాస్, షేక్ అక్బర్, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.


ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

క్లుప్తంగా

నేడు సచివాలయ కన్వీనర్ల సమావేశం

కొయ్యలగూడెం : కొయ్యలగూడెం మండల సచివాలయాల కన్వీనర్ల సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్లు మండల సచివాలయాల కన్వీనర్ నూకల రాము పేర్కొన్నారు. స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుంచి 22 సచివాలయాలకు సంబంధించి 66 మంది కన్వీనర్లతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొని వారి అమూల్యమైన సలహాలు అందజేస్తారని అన్నారు.

నెల్లిమర్ల అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం


అమరవీరుల సభలో నినాదాలు చేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం : స్థానిక బోస్ బొమ్మ సెంటర్లో నెల్లిమర్ల అమరవీరుల సంస్మరణ సభ ఆదివారం నిర్వహించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ మాట్లాడుతూ నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాల వ్యతిరేక పోరాటంలోనే నెల్లిమర్లలో 1994లో ఐదుగురు అమరులయ్యారని, వారి పోరాట దీక్షను స్ఫూర్తిగా తీసుకుని నేటి బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అందరూ పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బుట్టాయగూడెం : స్థానిక రామనర్సయ్య భవనంలో పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ ముద్రించిన 2023 క్యాలెండర్‌ను ఆదివారం పీడీఎస్‌యూ బృంద సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షుడు వినోద్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకు విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతల హర్షం

ఏలూరు (టూటౌన్): ఏలూరులో వైఎస్సార్ సీపీ జిల్లా నూతన కార్యాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే ఆళ్ల నాని భూమిపూజ చేయడంపై వైఎస్సార్ సీపీ నాయకులు పొలిమేర హరికృష్ణ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక గన్‌బజార్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన పార్టీ నాయకులు, ఎస్సీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏలూరును ఆళ్ల నాని హయాంలోనే కార్పొరేషన్‌గా మార్పు చేశారన్నారు. అలాగే నియోజకవర్గంలో అనేక శాశ్వత కట్టడాలు, అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియం ప్రాంతంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయం నిర్మాణం ద్వారా ఆ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో గూడవల్లి శ్రీనివాస్, మందపాటి నవీన్, బి.రామకృష్ణ, కటారి నాగేశ్వరరావు, గంటాటి రమేష్, కటారి రాజేష్, నేదూరి ఎల్లయ్య, ఎం.సత్యం, వి.జయరాజు, పెనుమూలూరి రామారావు, పొలిమేర రాజు పాల్గొన్నారు.

సమ్మె వాయిదా

ఏలూరు (టూటౌన్): ఆల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30, 31 తేదీలలో జరుప తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె వాయిదా పడిందని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు, ఏఐబీఈఏ జిల్లా అధ్యక్షుడు దుగ్గిరాల శ్రీనివాసమోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ బ్యాంక్‌ల అసోసియేషన్ ప్రతినిధులు ఈ నెల 31న బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులను చర్చలకు ఆహ్వానించినందున సమ్మె వాయిదా వేశారని ఏఐబీఈఏ జాతీయ నాయకులు ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఈ చర్చల్లో బ్యాంక్ ఉద్యోగులకు న్యాయం జరుగకపోతే సమ్మె ఎప్పుడు చేసేది ప్రకటిస్తామని వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ మోహన్ తెలిపారు.

సాయం అందించాలని ఎమ్మెల్యేను కోరిన ఫొటోగ్రాఫర్లు

జంగారెడ్డిగూడెం : పట్టణంలోని పాత మున్సిపాలిటీ ఆలయం వద్ద ఉన్న సచివాలయంలో ఎమ్మెల్యే వీఆర్ ఎలీజాను ఆదివారం జంగారెడ్డిగూడెం ఫొటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ మిక్సింగ్ యూనిట్ సభ్యులు కలిశారు. ఫొటోగ్రాఫర్ అనిల్‌కుమార్ వైద్యానికి సహాయం చేయాలని ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ఆసుపత్రిలో అయ్యే ట్రీట్మెంట్‌కు సంబంధించిన ఎస్టిమేట్ కాపీ ఇవ్వాలని, సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్లు కాకర్ల రామచంద్రరావు, జంగారెడ్డిగూడెం ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమరాజు సూరిబాబు, చండేశ్వరరావు రాజు, పవన్, వాసు, శ్రీను, ప్రసాద్, నాగసూరి బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఎలీజాకు వినతిపత్రం అందజేస్తున్న జంగారెడ్డిగూడెం ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు

ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

చింతలపూడి : మండలంలోని ప్రగడవరం పంచాయతీలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ టి.భూపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. శిబిరంలో జనరల్ మెడిసిన్ వైద్యులు పి.రామకృష్ణ, పిల్లల వైద్య నిపుణులు పి.రవీంద్రబాబు, గైనకాలజిస్ట్ డా.భవ్య, కంటి వైద్య నిపుణులు కె.సురేంద్రబాబు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందచేశారు. కార్యక్రమంలో మానవత గౌరవ డైరెక్టర్ డా ఎ.సత్యన్నారాయణ, చైర్మన్ ఎ.అప్పారావు, వైస్ చైర్మన్ ఎం.శామ్యూల్, అధ్యక్షుడు కె నాగచిన్నారావు, బీవీఎస్ఎన్ రాజు, ఎం.సత్తిబాబు, పి.సోమశేఖర్, ఎం.సత్తిబాబు, పి.సోమశేఖర్, కె.గాంధి, కృష్ణారెడ్డి, కె.సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.


వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న దృశ్యం

మాజీ మంత్రి వసంత్‌కుమార్ మృతి తీరని లోటు

ద్వారకాతిరుమల : రాష్ట్ర మాజీ మంత్రి వట్టి వసంత్‌కుమార్ మృతి ప్రజలకు తీరని లోటని వైఎస్సార్ సీపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు పలువురు పేర్కొన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో ద్వారకాతిరుమల మండలం కలసి ఉన్నప్పుడు వసంత్‌కుమార్ మండల అభివృద్ధికి చేసిన కృషిని ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, నాయకులు పెద్దిరెడ్డి జ్యోతిశ్రీనివాస్, బొండాడ వెంకన్నబాబు, గుర్రాల లక్ష్మణ్, మానుకొండ సుబ్బారావు, దాకారపు బంగారమ్మ, అగ్గియ్య, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పాకలపాటి త్యాగభీమేశ్వరరావు, మొగతడకల ప్రభాకరరావు, శంకాబత్తుల పాపారావు, పుప్పాల మురళీధరరావు తదితరులు భీమడోలు మండలం పల్లపూరులోని ఆయన నివాసానికి వెళ్లి వట్టి వసంత్‌కుమార్ భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులర్పించారు. అలాగే ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.


మాజీ మంత్రి వసంత్‌కుమార్ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న వాసు, తదితరులు

ఎమ్మెల్యే బాలరాజు సంతాపం

బుట్టాయగూడెం : మాజీ మంత్రి వట్టి వసంతకుమార్ మృతి పట్ల ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆదివారం ఒక ప్రకటన ద్వారా సంతాపం తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి కేబినెట్‌లో వసంతకుమార్ పర్యాటక మంత్రిగా పనిచేస్తున్న సమయంలో తాను ఎమ్మెల్యేగా పనిచేశానని ఆ సందర్భంలో వారిద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వసంతకుమార్ మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

జూదరుల అరెస్ట్

జంగారెడ్డిగూడెం : పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.సాగర్‌బాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం స్థానిక సోమాలమ్మ గుడి సమీపంలో దాడి చేయగా, పేకాట ఆడుతూ ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారన్నారు. వీరి వద్ద నుంచి రూ. 24,230 స్వాధీనం చేసుకుని ఎస్ఈబీ ఎస్సై సీహెచ్ అల్లూరయ్య పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాగర్‌బాబు తెలిపారు.

విద్యార్థినికి స్టడీ మెటీరియల్ వితరణ

కొయ్యలగూడెం : నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెంకు చెందిన మసాబత్తుల సాహితి కోనసీమ జిల్లాలోని అమలాపురం కిమ్స్ కాలేజీలో మెడిసిన్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. అయితే గత సంవత్సరమే మెడిసిన్ చేయాల్సి ఉన్నా ఆర్థిక స్థోమత సహకరించక ఆగిపోయింది. విషయం తెలుసుకున్న దాతలు ఈ సంవత్సరం కాలేజీ ఫీజు చెల్లించగా, గణేష్ రాయుడు (ఎంఎస్ ఆర్థో) సుమారు రూ.20 వేల విలువైన ప్రథమ సంవత్సర మెటీరియల్‌ని తన తండ్రి శేషగిరిరావు జ్ఞాపకార్థం ఆమెకు అందజేశారు. జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ సభ్యుడు విజయ్ ద్వారా స్టడీ మెటీరియల్‌ని వైఎస్సార్‌సీపీ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థినికి అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ రాయుడికి, ఫీజు కట్టిన దాతలకు సాహితీ కృతజ్ఞతలు తెలిపింది.


పుస్తకాలు, మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

ఎంపీడీవో మంగతాయారుకు సన్మానం


దర్భగూడెంలో ఎంపీడీఓ మంగతాయారును సత్కరించిన దృశ్యం

బుట్టాయగూడెం : గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా అవార్డు తీసుకున్న ఎంపీడీవో మంగతాయారును ఆదివారం జీలుగుమిల్లి మండలం దర్భగూడెం సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తే ప్రజాదరణ లభిస్తుందని సొసైటీ అధ్యక్షుడు కొల్లూరి రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మంగతాయారు మాట్లాడుతూ ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సున్నం ఉషారాణి, ఉపసర్పంచ్ కేతిరెడ్డి రాఘవ రెడ్డి, ఎంపీటీసీలు కంచర్ల సుధారాణి, సున్నం సురేష్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఈఓపీఆర్‌డీ దేవప్రియుడు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ఐదు శాతం నిధులు కేటాయించాలి

ఏలూరు (టూటౌన్): కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి బడ్జెట్‌లో ఐదు శాతం నిధులు కేటాయించాలని, మందులపై జీఎస్టీ ఎత్తి వేయాలని ఏపీ మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ జీవీడీ కృష్ణ కోరారు. స్థానిక పవరుపేటలోని సీఐటీయూ కార్యాలయంలో యూనియన్ వార్షిక సభ ఏలూరు బ్రాంచి యూనియన్ అధ్యక్షుడు బీవీవీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పేదలకు విద్య, వైద్యం అందుబాటులో తీసుకురావడంలో వైఫల్యం చెందిందన్నారు. కరోనా తరువాత ఆరోగ్యంపై ప్రజల్లో భయాందోళనలు నెలకొనడంతో ప్రైవేటు ఆస్పత్రులు, ఫార్మా కంపెనీలు దోచుకుంటున్నాయని విమర్శించారు. యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రసాద్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు, కెమిస్టు, డ్రగ్గిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు రవిచంద్ర, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎంవీ సదాశివరావు మాట్లాడారు.

పాడి రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

ఏలూరు (టూటౌన్): ఈనెల 31న ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలో పాడి రైతుల రాష్ట్ర సదస్సు జరుగుతుందని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ తెలిపారు. పవరుపేటలోని అన్నేభవనంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాడి రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ జరుగుతున్న ఈ సదస్సుకు జిల్లా నుంచి పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దాణా ఖర్చులు పెరిగిపోయినందున పాలకు గిట్టుబాటు ధర రాక రైతులు నష్టపోతున్నారన్నారు. చనిపోయిన ఆవులు, గేదెలకు బీమా పరిహారం అందించాలని, వివిధ రోగాల కారణంగా పాలదిగుబడి తగ్గిపోతోందని, రోగాల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

నేటినుంచి సత్యసాయి తాగునీరు

కొయ్యలగూడెం : రక్షిత గోదావరి జలాలు సత్యసాయి తాగునీటి సరఫరా సోమవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు పరింపూడి సర్పంచ్ ముప్పిడి విజయకుమారి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని సత్య సాయి తాగునీటి వాటర్ ట్యాంకులను శుభ్రం చేయడంతో పాటు మరమ్మతు పనులు పూర్తయ్యాయన్నారు. ఏడాది కాలంగా సత్యసాయి తాగునీటి సరఫరా నిలిచిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం ఇటీవల సత్యసాయి తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రజలు ఇప్పటినుంచి సత్యసాయి తాగునీటి జలాలను వినియోగించుకోవాల్సిందిగా సూచించారు.

కుంగ్‌ఫూ, కరాటేలో విద్యార్థుల ప్రతిభ


సాధించిన మెడల్స్‌తో హర్షిత స్కూల్ విద్యార్థులు

కామవరపుకోట : ఇటీవల కృష్ణా జిల్లాలో జరిగిన ఓపెన్ కుంగ్‌ఫూ, కరాటేలో భాగమైన కర్రసాములో మండలంలోని తడికలపూడి హర్షిత ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. 10 మంది గోల్డ్ మెడల్స్, 8 మంది సిల్వర్ మెడల్స్, 5 మంది బ్రౌన్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ నందిగామ రాణి తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన గురువు ఖరీదు సాంబయ్యను కరస్పాండెంట్ రాణి చంద్రశేఖర్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

భవన కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ఏలూరు (టూటౌన్): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, సంక్షేమ బోర్డు ద్వారా అమలయ్యే పథకాలను కొనసాగించాలని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రమణారావు, ప్రధాన కార్యదర్శి ఆర్‌వీ నరసింహారావు కోరారు. యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం స్థానిక నరసింహారావుపేటలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలన్నారు. ఈ నిధులను ఇతర అవసరాలకు మళ్లించ వద్దని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మళ్లించిన నిధులను తిరిగి సంక్షేమ బోర్డుకు జమ చేయాలని కోరారు. బిల్డింగ్ కార్మికుల సమస్యలపై ఏప్రిల్ 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో ఏపీ భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. రాష్ట్ర కోశాధికారి కేవీ గోపాలరావు, ఎం.సుందర్‌బాబు, ఎర్ర రాంబాబు, పిల్లి నరసింహారావు, మండా సూరిబాబు, పి.అనసూయమ్మ, వల్లేపల్లి నరసింహామూర్తి, రాష్ట్రంలోని 20 జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.